మాతృభాషను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం

మాతృభాష దినోత్సవంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు

విశాలాంధ్ర- సత్యవేడు: మాతృభాషను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవమని సత్యవేడు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు గుర్తు చేశారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తెలుగు అధ్యాపకులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు మాట్లాడుతూ ఇంగ్లీషు భాష మోజులో పడి అమ్మభాషను మరవద్దన్నారు.మాతృభాష సహజంగా అబ్బుతుందని ఆయన చెప్పారు.అయితే మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు కానీ వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలన్నారు.తల్లి ఒడి బిడ్డకు తొలి బడి అన్నారు.భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారా మన జీవ వైవిధ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉందన్నారుతెలుగు భాషలో ఉన్న మాధుర్యం,గొప్పదనం మరి ఇతర భాషల్లోనూ లేదన్నారు.మాతృభాషను కాపాడుకుంటూ దాని ద్వారానే ఇతర భాషలను నేర్చుకోవాలన్నారు.ఇందులో బాగానే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకోవాలని 1999 నవంబరు 17వ తేదీన యునెస్కో ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్యామూల్ అరవింద్, అధ్యాపకులు హోన్నా, ఎస్.హరి ప్రసాద్,మురళి మోహన్, ఢిల్లీ ప్రసాద్,రవిశంకర్,కీర్తి,ఎస్.హరి ప్రసాద్ పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంగ్లీ ఇదేం.. పద్ధతి

ఆలయంలో పాట చిత్రీకరణ

ఆమెకు అనుమతి ఇచ్చిన మహానుబావులు ఎవరు...విచారణ చేపట్టాలంటున్న ప్రతిపక్షాలు
ఎవరు చెబితే ఆమెకు అనుమతి ఇచ్చారు.. ఇందులో ఎవరి పాత్ర కీలకం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆలయంలో ఫోటోలు తీసుకునేందుకు మీడియాకు అనుమతి లేదు. ఫోన్లు తీసుకెళ్లేం దుకు కూడా అనుమతి లేదు. కనీసం ఉత్సవాల్లో అలంకరణ, వీఐపీలు తదితర వారి గురించి తెలియజేస్తామంటే దానికి కూడా అనుమతి లేదు. కానీ బయట వ్యక్తులు వారి సొంత వ్యాపారాల కోసం ఆలయ పవిత్రతను మంటగలపేలా తైతక్కలు ఆడేందుకు, లోపల శివలింగాలకు అభిషేకాలు చేస్తూ షూటింగ్లు చేస్తే మాత్రం వాటికి అవే అనుమతులు ఇచ్చేస్తుంటారు. ఇక్కడ సంప్రదాయాలేమీ ఉండవు... ఆలయ పరువు మర్యాదాలు గురించి అసలేమీ పట్టించుకోరు.వారికి ఒకరు చెప్పింది.. తోచింది...నచ్చింది మాత్రం చకచక చేసేస్తుంటారు.. చకచక అనుమతులను ఇచ్చేస్తుంటారు. ఇదీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో అధికారుల తీరు. రాష్ట్రంలో ఎంతో పవిత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రముఖ సింగర్ మంగ్లీ ఆలయంలో డ్యాన్స్ షూట్ చేసి పాట చిత్రీకరిరణ చేయడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. దీనిపై పట్టణ ప్రజలు అధికారులను దుమ్మెత్తిపోస్తున్నారు.. సోషల్ మీడియాలో పాటకు సంబంధించి ఫోటోలను తీసి పెట్టి ఇదేం పద్ధతి అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇలా పాటలు పాడేందుకు, చిత్రీకరణ చేసేందుకు అనుమతులు ఎవరు ఇచ్చారని, దీనికి ఎవరు ప్రధాన పాత్ర పోషించారు.. వీటిపై విచారణ జరిపించాలని అన్ని పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అయితే ఉత్సవాల్లో ఇప్పటికే ఎన్నో వివాదాలు చోటు చేసుకోగా సోమవారం అధికారులు వ్యవహరించిన తీరు తీవ్రస్థాయిలో విమర్శలకు తావిచ్చింది. ప్రముఖ సింగర్ మంగ్లీ ఆలయంలో పలు ప్రాంతాల్లో వీడియోలను చిత్రీకించింది. ఆమెతో పాటు మరో ఇద్దరు పాటల్లో డ్యాన్సు వేస్తూ చిందేశారు. అలాగే పాటతో పాటు శివయ్య విగ్రహానికి అభిషేకం చేయడం మహా అపచారమని స్థానిక వేదపండితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు దీనికి అనుమతిచ్చేందుకు ఎవరు అధికారులను ఒత్తిడి చేశారో బయట పడాల్సి ఉంది. అంతేకాకుండా అనుమతులు ఇచ్చిన అధికారులను కూడా సస్పెండ్ చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నారు. నాలుగు రోజుల ముందు వీడియోను యూట్యూబ్లో పెట్టగా ఇప్పటికే నాలుగు లక్షలపైగా దీన్ని వీక్షించారు. ఆలయంలో ఎప్పటి నుంచో చిత్రీకరణ చేయకుండా నిబంధనలు విధించారు. కానీ అధికారులు ఆ నిబంధనలను తుంగలో తొక్కి ఆమెకు అనుమతి కేటాయించారు. అది కాకుండా ఆమె నృత్యం చేస్తూ ఉంటే ఆమె వెనక ఆలయంలో పనిచేసే కొందరు అర్చకులు వేద పండితులు ఆమెను అనుసరించడం కూడా పలు విమర్శలు తావిస్తోంది. దీనిపై కాంగ్రెస్ నేత నవీన్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇదే విషయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని తక్షణం మంగ్లీ దాన్స్ కు అనుమతి ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆమ్ ఆద్మీ పార్టీ బలపరిచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

అప్పం గారి జైపాల్ గెలిపించండి

విశాలాంధ్ర - చంద్రగిరి: ఆమ్ ఆద్మీ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ మరియు మండల కమిటీల ఎన్నిక సమావేశం చంద్రగిరి నియోజకవర్గ కన్వీనర్ బొంతల రాజేష్ అధ్యక్షున మంగళవారం జరిగింది. చంద్రగిరి నియోజకవర్గ కార్యదర్శిగా సి.పి ప్రమోద్ కుమార్ ,చంద్రగిరి మండల కన్వీనర్ గా కాపువీధి సురేష్ లకు నియమకపత్రలను అందించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట చలపతి ,రాష్ట్ర సహాయక కార్యదర్శి మరియు ఎన్నికల పరిశీలక చైర్మన్ కోడివాక చందు ,తిరుపతి జిల్లా కన్వీనర్ నీరుగట్టు నగేష్ లు విచ్చేసి ప్రసంగించారు .ఈరోజు రాష్ట్రంలో చదువుకున్న విద్యావంతులని చట్టసభల్లోకి పంపించే గొప్ప అవకాశం వచ్చిందని ఈ తరుణంలో మార్చి నెల 13వ తారీఖున తూర్పు రాయలసీమ చిత్తూరు ,నెల్లూరు ,ప్రకాశం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆమ్ ఆద్మీ పార్టీ బలపరిచిన అప్పంగారి జైపాల్ ను గెలిపించాలని కోరారు. అప్పంగారి జైపాల్ విద్యార్థి దశ ఉంటే విద్యార్థుల కోసం అనేక పోరాటాలు చేశారని అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారని, పార్టీలో కీలక బాధ్యతలు కూడా నిర్వహించి అరవింద్ కేజ్రీవాల్ స్ఫూర్తితో నీతిమంతున పాలన కోరకు కృషిచేస్తున్నారన్నారు.ఆనంతరం పట్టభద్రుల యమ్.యల్.సి అభ్యర్థి అప్పంగారి జయపాల్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార%శీ% కొరకు శాసనమండలిలో శాస్వత పరిష్కార మార్గాలు చూపుతానని అందుకొరకు తమ అమూల్యమైన ప్రధమ ఓటును వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దాము,మునిరాజ, కుమార్, గిరి,చంద్రగిరి నియోజకవర్గలోని మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూణె లో పరాగ్ డెయిరీని సందర్శించిన టీటీడీ అధికారుల బృందం

- డెయిరీ అభివృద్ధి పై అధ్యయనం

విశాలాంధ్ర- తిరుమల : దేశీయ గో జాతులను అభివృద్ధి చేసి తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి రోజువారి అవసరమయ్యే పాలు, పెరుగు, నెయ్యి సొంతంగా తయారు చేసుకోవడానికి కార్యాచరణకు దిగిన టీటీడీ దేశంలోని అత్యుత్తమ దేశీయ గోశాలలు,డెయిరీల పనితీరును పరిశీలిస్తోంది. ఇందులోభాగంగా జేఈవో శ్రీమతి సదా భార్గవి నేతృత్వంలో చీఫ్ ఇంజినీర్ శ్రీ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ వెంకటనాయుడు బృందం మంగళవారం సాయంత్రం పూణె కు సమీపంలోని మంచార్ లో పర్యటించింది. ఆ గ్రామంలో ఉన్న పరాగ్ డెయిరీ కి చెందిన భాగ్యలక్ష్మి డెయిరీ ఫామ్ ను పరిశీలించారు. ఈ డెయిరీ లోని గో జాతుల ద్వారా అత్యధిక పాల ఉత్పత్తికి అనుసరిస్తున్న విధానాలను వీరు క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నారు. ఆ డెయిరీ యాజమాన్యం సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తక్కువ మంది సిబ్బందితో మంచి ఫలితాలు సాధిస్తున్న తీరును అధికారుల బృందం అధ్యయనం చేసింది. యంత్రాల సాయంతో గోవులకు కష్టం లేకుండా ఒకే సారి 50 గోవుల నుంచి సులువుగా పాలు పితికే విధానాన్ని పరిశీలించి అక్కడి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డెయిరీ నిర్వహణ, సాంకేతిక వ్యవస్థ, ఖర్చు తదితర వివరాలన్నింటితో తమకు ఒక నివేదిక అందించాలని జేఈవో శ్రీమతి సదా భార్గవి భాగ్యలక్ష్మి డెయిరీ యాజమాన్యాన్ని కోరారు. వీలైనంత త్వరగా నివేదిక అందించడానికి వారు అంగీకరించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి బందోబస్తు ప్రణాళిక సిద్ధం కావాలి: కలెక్టర్

ప్రశాంత వాతావరణంలో శాసన మండలి ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర- తిరుపతి : ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ, స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని శాసన మండలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.హరి నారాయణన్ మంగళవారం సాయంత్రం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం నుండి ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, తిరుపతి మరియు అన్నమయ్య జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్, జేసి లు, డిఆర్ఓలు, ఆర్.డి.ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా తిరుపతి నుండి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.వెంకటరమణా రెడ్డి, జేసిడి బాలాజీ, డిఆర్ఓ శ్రీనివాసరావు, ఆర్డిఓలు కనకనరసా రెడ్డి, చంద్రముని రణాల్, రామారావు, కిరణ్ కుమార్, రిటైర్డ్ జే.సి. చంద్రమౌళి, ఎస్డిసి శ్రీనివాసులు, చెన్నయ్య తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ శాసన మండలి పట్టభద్రుల, ఉపాధ్యాయ , స్థానిక సంస్థల మండలి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విధాల ప్రణాళికా బద్ధంగా పోలింగ్ స్టేషన్ లు, పోలింగ్ విధులు కేటాయించబడిన సిబ్బంది ఎంపిక, మార్కడ్ ఓటర్ల జాబితా తయారీ తదితర ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని, జిల్లా రెవిన్యూ అధికారులను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా గెజిట్ నోటిఫై చేసినందున పూర్తి భాద్యతతో సంబందిత ఆర్.డి.ఓ లను సమన్వయం చేసుకొని ముందుకెల్లాలని కోరారు. జిల్లా కలెక్టరేట్ లో ఎన్నికల హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, కంప్లైంట్ రిజిస్టర్ ఉండాలని సూచించారు. వి సి అనంతరం కలెక్టర్, జే సి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ డిఆర్ఓ లు, ఆర్.డి.ఓ. లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్న అధికారులు రెప్రెజంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్ నిబంధనలను అర్థం చేసుకుని విధులు నిర్వర్తించాలని సూచించారు. సెక్టోరియల్ అధికారులు వారికి కేటాయించిన రూటు, పోలింగ్ స్టేషన్ లను ముందస్తుగా పరిశీలించాలని పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు, బయట వీడియోగ్రఫీ కు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలనీ తెలిపారు.ఎన్నికల నిబంధనల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని, ఎన్నికల రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించే మెటీరియల్ లను చెక్ లిస్టు ఆధారంగా పంపాల్సి ఉంటుందని అన్నారు. రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల యందు లైటింగ్ ఏర్పాట్లు చూడాలని అన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన అధికారులకు సిబ్బందికి మార్చి 1, 9 తేదీలలో రెండు సార్లు శిక్షణ ఇవ్వాలని ఈ శిక్షణ బాధ్యతలు రిటైర్డ్ జె.సి. వి.ఆర్. చంద్రమౌళి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోదండ రామి రెడ్డి పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా శిక్షణ ఉండాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులను మరో సారి పరిశీలించి సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటికి అనుగుణంగా ఆర్డీఓ లు సంబంధిత డిఎస్పీ లతో కలిసి బందోబస్తు ప్రణాళిక పకడ్బందీగా అమలు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు.

వన్నెకుల క్షత్రియులకు మరింత రాజకీయ ప్రాధాన్యత

ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక -'యువగళం'లో నారా లోకేష్ హామీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వన్నెకుల క్షత్రియులకు మరింత రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. 'యువగళం' పాదయాత్ర 23వ రోజైన మంగళవారం శ్రీకాళహస్తి మండలంలో చేశారు. శ్రీకాళహస్తి పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ఉదయం 10గంటలకు ప్రారంభమైన పాదయాత్ర టీఎంవీ కండ్రిగ, మిట్టకండ్రిగ, అమ్మపాళెం, తొండమనాడు, దిగువవీధి, బొక్కిసపాళెం, సుబ్బానాయుడుకండ్రిగ, వెంకటాపురం మీదుగా ఏర్పేడు మండలం బండారుపల్లె, కోబాక వరకు సాగింది. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 300కి.మీ. దూరం పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీకాళహస్తి మండలం తొండమానుపురంలో శిలాఫలకం ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతంలో నారా లోకేష్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దారి వెంబడి పూలు పరుస్తూ స్వాగతం పలికారు. నారా లోకేష్ దారి వెంబడి మహిళలు, రైతులు, వృద్ధులు, యువకులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం వెంకటాపురం వద్ద వన్నెకుల క్షత్రియులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్నెకుల క్షత్రియులు తమ సమస్యలను నారా లోకేష్ కు వివరించారు. తమిళనాడు రాష్ట్రంలో లాగా తమకు ఎంబీసీలో అవకాశం కల్పించాల న్నారు. వన్నెకుల క్షత్రియుల విజ్ఞప్తులు విన్న తరువాత నారా లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియులకు ప్రత్యేక స్థానం కల్పించిందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే వన్నెకుల క్షత్రియులకు మరింత రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. విద్య, ఉద్యోగ పరంగా మంచి అవకాశాలు కల్పిస్తామన్నారు. రిజర్వేషను విషయంలో సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన 100 రోజుల వ్యవధిలో వన్నెకుల క్షత్రియులకు కమ్యూనిటీ భవనం నిర్మించి ఇస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఏర్పేడు లేదా రేణిగుంట మండలాల పరిధిలో కాటేజీల నిర్మాణానికి కూడా తమవంతు సహకార అందిస్తామన్నారు. వన్నెకుల క్షత్రియుల్లో అత్యధిక మంది పాడి పరిశ్రమపై ఆధార పడి ఉన్నారని... ఈ పాడి పరిశ్రమ అభివృద్ధికి చేయూత ఇస్తామన్నారు. అదేవిధంగా వ్యవసాయంపై ఆధారపడి జీవించే వన్నెకుల క్షత్రియులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు సత్రవాడ ముని రామయ్య, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, వన్నెకుల క్షత్రియ సంఘం నేతలు సత్రవాడ ప్రవీణ్, రెడ్డివారి గురవారెడ్డి, టిడిపి శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, పేట బాలాజీ రెడ్డి, ఈశ్వరరెడ్డి, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి 893వ జన్మదినాన్ని ఘనంగా జరుపుకుందాం : ఎమ్మెల్యే భూమన

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి పుణ్యక్షేత్రం ఆవిర్భవించిన దినోత్సవం సందర్భంగా ఈ నెల 24వ తేది శుక్రవారం తిరుపతి నగరానికి పుట్టినరోజు కార్యక్రమాన్ని వైబోత్సవంగా జరుపుకుందామని తిరుపతి శాసన సభ్యులు, మానవ వికాస వేదిక గౌరవ అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి కోరారు. తిరుపతిలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, మానవ వికాస వేదిక కన్వీనర్లు శైలకుమార్, సాకం నాగరాజు, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, మునిసిపల్ స్టాండింగ్ కమిటి సభ్యులు ఎస్.కె.బాబులతో కలిసి మానవ వికాస వేదిక గౌరవ అధ్యక్షులు, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ పుట్టిన రోజు జరుపుకోవడం అన్నది మనిషికే కాదు నగరానికి కూడ చాలా అవసరమని, అందులోను కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవారి పాద పీఠ నగరంగా వెలసిన మన తిరుపతి మరింత ప్రత్యేకమని తెలియజేస్తూ, మనం మన నగర జన్మదినాన్ని అందరం కలసి అత్యంత వైభవంగా జరపుకుందామన్నారు. సౌమ్యనామ సంవత్సరం పాల్గుణ పౌర్ణమీ, ఉత్తరా నక్షత్ర సోమవారం ఫిబ్రవరి 24వ తేది 1130 వ సంవత్సరం తిరుపతి నగరం ఆవిర్భవించిందన్నారు. భగవద్ రామానుజాచార్యుల వారు తిరుపతిలో ఆరోజన శ్రీ గోవిందరాజస్వామి వారిని ప్రతిష్ఠించి, కైంకర్య నిర్వహణ కార్యక్రమాలు రూపొందించి, నాలుగు మాడవీధుల నిర్మాణం ప్రారంభించారని, అదే మన నగర జన్మదిన విశిష్టతన్నారు. రామానుజుల రాక పూర్వం తిరుపతి పట్టణం లేదని, శ్రీవారి ఉత్సవాలన్ని తిరుచానూరులోనే జరిగేవన్నారు. ప్రపంచంలో చరిత్ర కలిగిన నగరాలు చాలావున్నాయని, అవి కూడ ఉత్సవాలు జరుపుకుంట్టున్నాయని, కాని నగర అంకురార్పణ జరిగిన ఖచ్చితమైన తేది ఏ నగరానికి లేదని చెబుతూ,. ఒక్క తిరుపతికి మాత్రమే ఖచ్చితమైన ప్రారంభ తేది వుందన్నారు. సమతా ధర్మాన్ని స్థాపించి, తిరుమల శ్రీవారి నిత్య పూజా కైంకారాల నియమాలను స్థిరీకరించిన భగవద్ రామానుజులు తిరుపతి నగర ఆవిర్భావ కారకులని, ఆ పవిత్రమూర్తి హస్త స్పర్శచే పులకించిన పట్టణం తొలుత గోవిందరాజ పట్టణంగా, తరువాత రామానుజపురంగా పిలిచేవారని, 13వ శతాబ్దపు ప్రారంభంనుంచి తిరుపతిగా పిలుస్తున్నట్లు భూమన వివరించారు. అంతటి పవిత్ర నగరంలో వున్నందుకు గర్వపడుతూ ఫిబ్రవరి 24న నగరపు 893వ జన్మదినం వైభవంగా జరుపుకొని తిరుపతి నగర ప్రజలను చూసి ప్రపంచం గర్వపడేలా చేద్దామని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ప్రజలందరిని ఉద్దేసించి విజ్ఞప్తి చేసారు. అనంతరం శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో విచ్చేసి వున్న పెద్ద జీయంగారు, చిన్న జీయంగార్ల వద్దకు చేరుకొని తిరుపతి పుట్టిన రోజు వేడుకలకు రావల్సిందిగా కోరుతూ మొదటి కర పత్రాలను వారికి అందించి, వారి నుండి ఆశీస్సులు తీసుకొని ప్రజల భాగస్వామ్యం కోరుతూ ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి కర పత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, నరసింహాచారి, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి, ఉదయ్ వంశీ, తొండమనాటి వెంకటేష్ రెడ్డి, వెంకటేష్ రాయల్, చంద్రారెడ్డి, శ్రీసిటి మేనేజర్ రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

ఖబడ్దార్ వల్లభనేని వంశీ

ఇంకోసారి ఇలా మాట్లాడితే నీ సంగతి తేలుస్తాం

విశాలాంధ్ర - గూడూరు : ఖబడ్దార్ వల్లభనేని వంశీ ఇంకోసారి ఇలా మాట్లాడితే నీ సంగతి తేలుస్తామని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం గమళ్లపాలెంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువగళం 23వ రోజు పాదయాత్ర తిరుపతి జిల్లా శ్రీ కాళహస్తిలో జరుగుతుందన్నారు. 3 రోజుల పాదయాత్రలో నారా లోకేష్ తో కలిసి పాల్గొంటామన్నారు. మా నాయకుని పాదయాత్రకు అడుగడుగునా జనాలు నీరాజనం పడుతున్నారని తెలిపారు. గన్నవరంలో మా నాయకుని ఫోటోతో గెలిచి ఇపుడు అధికార పార్టీకి వెళ్లిన వల్లభనేని వంశీ, గతంలో చంద్రబాబు నాయుడు లేకపోతే మీరు గెలిచి ఉండేవారా అని ప్రశ్నించారు. మీరు చేసిన అనుచిత వాఖ్యలకు మా టీడీపీ నాయకులు ప్రశ్నించినందుకు అతని ఇంటిని ధ్వంసం చేయించి, ఇంట్లో ఉన్న వారిపై అసభ్యంగా ప్రవర్తించి , మా పార్టీ కార్యాలయాన్ని తన అనుచరలతో నాశనం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ పోలీస్ వారు ఉన్నపటికీ ఏమి పట్టి పట్టనట్టు ఉండి మా నాయకులపై కేసులు కట్టారు. వంశీ ఏదో మాట్లాడరు చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు నిలబడమనండి ఇక్కడ అని కారు కూతలు కూస్తున్నారు.మీరు చేస్తున్న పాలనకు మా నాయకులు నిలబడనవసరం లేదు సామాన్యుడిని నిలబెట్టిన నీ మీద బంపర్ మెజారిటితో గెలుస్తాం అది తెలుగుదేశం పార్టీ క్యాడర్ అన్నారు. నేను దళిత నాయకుడని, గూడూరు నియోజకవర్గం, మా నాయకుడు ఆదేశిస్తే సునీల్ కుమార్ అనే నేను నీ మీద పోటీకి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మీరు ఎవరిని మెప్పించడానికి ఇటువంటి మెహర్బానీ మాటలు మాట్లాడుతున్నారు.మీరు ఇలానే మాట్లాడితే రేపు మాకు ఒక రోజు వస్తుంది అపుడు ఎలా ఉంటాదో మీరు కూడా ఆలోచించుకోవాలన్నారు. పోలిస్ వారు ఏకపక్షంగా వ్యవహరించడం దారుణం అన్నారు. అధికారం ఎపుడు ఒక సైడ్ ఉండదన్నారు. ఈ రోజు మా నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులు పెడితే రేపు మేము వచ్చినపుడు మీరెక్కడ ఉన్న దానికి రెండింతలు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.ఇంకోసారి మా నాయకులు చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబుల గురించి మాట్లాడితే బాగోదన్నారు.మా నాయకుడు ఆదేశిస్తే గన్నవరంకి వచ్చి తేల్చుకుంటాం మీ సంగతని హెచ్చరించారు. ఇంకోసారి ఇలా మాట్లాడితే మాత్రం పద్ధతిగా ఉండదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, కార్యదర్శి గుండాల భారతి, పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు జలీల్ అహ్మద్, పార్లమెంట్ యువత ప్రధాన కార్యదర్శి బత్తిన ప్రణీత్ యాదవ్, అధికార ప్రతినిధి కుంచం దయాకర్, కార్యదర్శి మల్లి కళ్యాణ్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఎండీ. అబ్దుల్ రహీమ్, మైనారిటీ నాయకులు చాన్ బాష, మస్తాన్ బాషా, సిరాజ్, అలీ హుస్సేన్, నాయబ్, బాబు, సద్దాం, నయీమ్, గౌస్ బాష, వెంకటేష్, పట్టణ యువత ఉపాధ్యక్షుడు గుండాల సందీప్, మనుబోలు శ్రీనివాసులు, టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు ఆసనాపురం వెంకటేష్, లల్లా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 22న శ్రీవారి ఆర్జితసేవాటికెట్లకోటావిడుదల

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమల శ్రీవారి ఆర్జిత సేవాటికెట్లకు సంబంధించి మార్చి, ఏప్రిల్, మే నెలల కోటాను ఫిబ్రవరి 22న సాయంత్రం 4 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లోవిడుదలచేయనుంది. వీటిలో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు ఉన్నాయి. అదేవిధంగా, మార్చి, ఏప్రిల్, మే నెలల కు సంబంధించిన మిగతా ఆర్జితసేవాటికెట్లకు ఆన్‌లైన్ లక్కీడిప్ నమోదు ప్రక్రియ జనవరి 22న ఉదయం 10 గంటల నుండి ఫిబ్రవరి 24న ఉదయం 10 గంటల వరకు ఉంటుంది. లక్కీడిప్ లో టికెట్లు పొందిన వారు సొమ్ము చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.భక్తులు ఈ విషయాలను గుర్తించి శ్రీవారి ఆర్జిత సేవలను బుక్ చేసుకోవాలని కోరడమైనది.

మార్చి 7న వాచిలు, మొబైల్ ఫోన్లు ఈ-వేలం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన వాచిలు , మొబైల్ ఫోన్లను మార్చి 7వ తేదీ రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ- వేలం వేయనున్నారు. ఇందులో టైటాన్, క్యాషియో, టైమెక్స్, ఆల్విన్, సొనాట, టైమ్‌వెల్, ఫాస్ట్‌ట్రాక్ కంపెనీల వాచి లున్నాయి . ఆదేవిధంగా వివో, నోకియా, కార్బన్, సాంసన్, మోటోరోలా, ఒప్పో కంపెనీల మొబైల్ ఫోన్లు వున్నాయి. కొత్తవి/ఉపయోగించిన/పాక్షికంగా దెబ్బతిన్న వాచిలు మొత్తం 22 లాట్లు, మొబైల్ ఫోన్లు 18 లాట్లు ఈ-వేలంలో ఉంచారు.ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో కార్యాలయం వేళల్లో, టీటీడీ వెబ్‌సైట్ ను సంప్రదించాలన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో దుర్జటి సాంస్కృతిక కళా వేదిక వద్ద జరిగిన సాంప్రదాయ నృత్య కార్యక్రమంలో శ్రీకాళహస్తికి చెందిన మునిసిపల్ ఉద్యోగి వంశీకృష్ణ కుమార్తెలు గుమ్మళ్లపు వైష్ణవి, వర్షిత, సరయులు కలసి గౌరీశంకరా...గంగాధరా...అనే గీతానికి ఇచ్చిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నది. శివజ్ఞ శివాని నాట్యాలయంలో వీరు శిక్షణ తీసుకున్నారు. అద్భుతంగా ప్రదర్శించిన చిన్నారుల నృత్యం చూసిన వారు ప్రశంసించారు.

శ్రీశ్రీ రచనలపై అవగాహన

విశాలాంధ్ర - గూడూరు :గూడూరు పట్టణ మాయాబజార్ లోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం జోగి శివకుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెడ్ బుక్ డే సందర్భంగా మహా కవి శ్రీ శ్రీ రచించిన ఈ మహా ప్రస్థానం గ్రంథం గురించి సీనియర్ నాయకులు టి. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ, ప్రణాళిక, ప్రాధాన్యత, రచనలు, పరిణామాలను క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో గూడూరు సీపీఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, కెవిపిఎస్ నాయకులు, అడపాల ప్రసాద్, ఎస్. ముత్యాలయ్య, ఎస్.సురేష్, పి. మణి, గుర్రం రమణయ్య, రాజా, తిరుపతి జిల్లా కార్యదర్శి బి.గోపినాథ్, పి.పెంచల ప్రసాద్, టి.రాఘవయ్య, తిరుపతి జిల్లా సిఐటియు ఆటో కార్మిక సంఘం నాయకులు బివి. రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయంలో భారీ అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో ఉన్న వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అన్నదాన కమిటీ కార్యదర్శి తుమ్మూరు మునిమోహన్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి మంగళవారం క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అంతకుముందు ఆలయంలో దాతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 1000 మంది వరకూ అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

పదవ తరగతి విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - గూడూరు : ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరు సనత్ నగర్ లోని శ్రీచైతన్య స్కూల్ లో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాల బ్రహ్మానంద సరస్వతి 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. . ఆధ్యాత్మిక గురూజీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏకాగ్రతతో చదవాలన్నారు. దైవచింతన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ కే. శ్రీనివాసులు, ప్రగతి కుటుంబ సభ్యులు వేమారెడ్డి సురేంద్రనాథ్ రెడ్డి, ట్రెజరర్ కే. శ్రీనివాసులు, వాకాటి రామ్మోహన్, పాఠశాల బోధన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యంపై కేసులు నమోదు

విశాలాంధ్ర-కోట:- మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ చౌర్యం చేస్తున్న వారిపై విజిలెన్స్ అధికారులు దాడులు చేసి కేసులునమోదు చేసినట్లు ఏడి వరప్రసాద్ తెలిపారు. పలు ప్రాంతాలలోని ఇటుకబట్టి యజమానులు విద్యుత్ చౌర్యం పాల్పడుతున్నట్లు గుర్తించి ఆమేరకు వారిపై కేసులు నమోదుచేసి జరిమానా విధించినట్లు తెలిపారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

బోయకొండ అభివృద్ధిలో తనదైన ముద్రవేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి
- వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి స్పష్టం

విశాలాంధ్ర - చౌడేపల్లె : చిత్తూరు జిల్లా,పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండలం,దిగువపల్లె పంచాయతీలో వెలసిన ప్రముఖ శక్తిక్షేత్రం,కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన శ్రీబోయకొండ గంగమ్మ ఆలయ అభివృద్ధిలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనదైన ముద్ర వేస్తున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి,ధర్మవరం నియోజకవర్గం పరిశీలకులు పెద్దిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఆయన బోయకొండ గంగమ్మ ఆలయాన్ని సందర్శించారు.ఇందులో భాగంగా అభివృద్ధి చర్యలపై పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయకొండ గంగమ్మను దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుండి భక్తులు తరలివస్తుంటారన్నారు.గతంలో సౌకర్యాలు చాలా తక్కువగా ఉండేవని,మంత్రి పెద్దిరెడ్డి కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి బోయకొండ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు.బోయకొండలో ప్రస్తుతం జరిగిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందని,ఇంతటి అభివృద్ధికి కారకులైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు.భవిష్యత్తులో బోయకొండను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఆలయ కమిటీ పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి ఓ.ఎస్.డి కుమార్ స్వామి,మంత్రి వ్యక్తిగత సహాయకులు మునితుకారాం, శ్రీబోయకొండ గంగమ్మ ఆలయ ఛైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ,ఈవో చంద్రమౌళి, ఎల్.రెడ్డి,ప్రకాష్,డిష్ సూరి,సెక్రటరీ,వసుంధర,సురేందర్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ప్రధానోపాధ్యాయులు పి వెంకట రమణారెడ్డి అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలు ఉత్సాహంగా పద్య పఠనం,పాటలు, నృత్యాభినయం పోటీలలో పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. పద్యాలలో మొదటి బహుమతి స్వప్న, రెండవ బహుమతి పి.హర్షిత్ రెడ్డి,3వ బహుమతి చరణ్ రెడ్డి,తేజేశ్వర్ రెడ్డి లు సంయుక్తంగా గెలుపొందారు.ఒకటవ తరగతి చదువుతున్న కవల పిల్లలు భరత్ రెడ్డి భగవత్ రెడ్డి ల పద్యాలపన ప్రేక్షకులను అలరించింది. వీరికి ఇంటిదగ్గర ప్రత్యేక శిక్షణ ఇచ్చి పద్యాలను నేర్పిస్తున్నట్లు వారి తల్లి బండి దీప తెలిపారు. మాతృభాష అభ్యసిస్తేనే మిగిలిన భాషలు నేర్చుకోవడానికి సులభంగా ఉంటుందని దొడ్డా ఉమామహేశ్వరరావు తెలిపారు. ప్రాథమిక స్థాయిలో మాతృ భాషలో బోధన సత్ఫలితాలు ఇస్తాయని అనేక రకాలైన కమిటీలు నొక్కి వక్కాణించాయని డాక్టర్ బండి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.అమ్మ పాల వంటి కమ్మనైన భాష తెలుగు భాష అని,మన మాతృభాష మృత భాష కాకూడదని భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పుత్తూరు మురళి రెడ్డి, విజయలక్ష్మి, మస్తాన్,వేణు,గోపాల్, మునిరత్నం,శంకర్, కమల నాథన్,జ్యోత్స్న,భద్రావతి, గౌతమ్ పాల్గొన్నారు.

మాతృభాష తల్లి లాంటిది

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- మాతృభాష తల్లి లాంటిదని హెచ్ఎం సుమలత అన్నారు.పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లె ఉన్నత పాఠశాలలో మంగళవారం మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పిల్లాడికి తల్లిపాలు ఎంత శ్రేష్టమో మనిషికి మాతృభాష అంతే శ్రేష్టమని అన్నారు.మాతృభాష ఏదైనా అది తల్లితో సమానం అని మనం తల్లిని ఎలా గౌరవిస్తామో మాతృభాషను కూడా అలాగే గౌరవించాలని అన్నారు. మాతృభాషను మర్చిపోకూడదని అన్నారు. మాతృభాష అన్ని భాషలకు మూలమని అన్నారు. మాతృభాష ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు చక్రధర్, అనురాధ , సి ఆర్ పి మునీర్ అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాతృ భాషతోనే మనో వికాసం

విశాలాంధ్ర-పలమనేరు : మాతృభాష ద్వారా మాత్రమే మనోవికాసం కలుగుతుందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసీనాధం నాయుడు తెలిపారు.మంగళవారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యం కళామందిరంలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ మాతృభాషలో విషయావగాహన సులభతరం అవుతుందన్నారు. మాతృ భాషలు తల్లి పాలు వంటివద ని ఇతర భాషలు డబ్బా పాల వంటివన్నారు. ప్రముఖ రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ తెలుగు భాష నశిస్తే తెలుగుజాతి నశిస్తుందన్నారు.ఇతర భాషలు నేర్చుకోవడం తప్పు కాదని మాతృభాష ద్వారా ఇతర భాషలు నేర్చుకోవడం సులభతరం అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలుజ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్పశ్రీపురం సీతారామయ్యవహీదా భాను, చంద్రశేఖరయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

భోగ భాగ్యాలనిచ్చే యోగ నందీశ్వరుడు
-కోరినవారి కొంగు బంగారం కొత్తవీరపల్లి పరమేశ్వరుడు

విశాలాంధ్ర-చౌడేపల్లి : ఓ వైపు దట్టమైన కొండలు మరో వైపు అడవి నడుమ కోరిన వారి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న యోగానందీశ్వరుడు... ఈశ్వరుని పూజిస్తే సకల దేవతలు ఆశీర్వదిస్తారన్న పెద్దల అన్నానుడి ఉండనే ఉంది ఇదే తరహాలో కొత్త వీరప్పల్లి యోగ నందీశ్వరుడు వచ్చిన వారి కోరికలు తీర్చే కల్ప కరువుగా నిలచాడు నంది కొండపై వెలసిన ఆ దేవదేవుడికి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలతో నిత్య కైంకర్యాలు జరుగుతూనే ఉన్నాయి యోగ నందీశ్వరుని కరుణ కటాక్షాల కోసం భక్త జన సందోహం అధికంగా ఉంటుంది ముఖ్యంగా శివరాత్రి పర్వదినాన కొత్త వీరప్పల్లి యోగ నందీశ్వరాలయానికి కర్ణాటక రాష్ట్రం నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు దివ్యశ్రీ అధినేత భాస్కర రాజు కుటుంబ సభ్యులు స్వామివారికి తొలి పూజ నిర్వహించారు రెండు రోజులపాటు ఆలయం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమం జరిగింది దిన దినాభివృద్ధి చెందుతున్న యోగ నందీశ్వరాలయంలో పలు పనులు శరవేగంగా జరుగుతున్నాయి మెట్లు ఎక్కి స్వామి వారి దర్శనం చేసుకునేవారు కొత్త వీరప్పల్లి గ్రామస్తుల సహకారంతో సొరంగ మార్గంలో ఉన్న గుండ్లను వెళ్లి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు ఓ చిన్న గుహ మార్గంలో వెళ్లి స్వామి వారిని దర్శించుకునే సంతృప్తి భక్తులకు కలుగుతుంది సకల జన వల్లభుడు అభిషేక ప్రియుడు కొత్త వీరప్పల్లి యోగ నందీశ్వర ఆలయాన్ని సందర్శిస్తే ఆ కుటుంబం సుభిక్షంగా ఉంటుందన్న నమ్మకం భక్తుల్లో కలుగుతోంది శివరాత్రి ఉత్సవాలలో రామరాజు దామోదర రాజు సుబ్రహ్మణ్యం రాజు నారాయణ రాజు జనార్ధన రాజు పురుషోత్తమ రాజు ప్రముఖ క్షత్రియులు పారిశ్రామికవేత్తలు రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడు నుంచి విశేషంగా వచ్చిన భక్తులతో నందీశ్వరుని కొండ భక్త జనసంద్రమైంది.

ఘనంగా మాతృభాషాదినోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వైవీ వసుమతీదేవీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నరు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ అన్ని భాషలకన్నా తెలుగు భాష భారతదేశంలో ఎంతో గొప్పదని అభివర్ణించారు. ఎందరో తెలుగు కవులు తమ రచనల ద్వారా చరిత్రలో నిలిచి పోయారని గుర్తు చేశారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు మాధవరెడ్డి, జనార్ధన్ మాట్లాడుతూ మాతృభాష గొప్పతనాన్ని, మాతృభాషను చదవడం వల్ల కలిగే లాబాలను విద్యార్థులకు క్షణ్ణంగా వివరించారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించరు.ఈ క్రమంలో బాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు 7వ తరగతి విద్యార్థులుగయోపాఖ్యానం నాటకం,ఇంద్రసభ అనే తెలుగు కవుల కవితా గోష్టి, పిట్టల దొర అనే ఏక పాత్రాభినయం చేశారు. 10వ తరగతి విద్యార్థి ప్రమోద్ అమ్మచిక్కి పోతుందనే శీర్షికతో తెలుగు భాషా రోజు రోజుకు అనాదరణరు గిరి అవుతుందనే విషయాన్ని గుర్తు చేశారు. అలాగే జిల్లా విద్యశిక్షణ సంస్థ (డైట్)లో కూడా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని అద్యాపకులు, ఛత్రోపాద్యాయులయ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమం, యువతకు ఉపాధే లక్ష్యంగా పరిపాలన:నారాయణస్వామి

విశాలాంధ్ర -చిత్తూరు:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సంక్షేమం, పెట్టుబడుల అంశాల్లో ముందంజలో ఉందని, సీఎం జగన్ రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం అమలు చేస్తున్న నాడు నేడు పథకం దేశానికే తలమానికమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. జీఎస్డీపీ మొదలు పెట్టుబడుల ఆకర్షణ, నైపుణ్య, ఉపాధి శిక్షణ అంశాల్లో ఏపీ ఇతర రాష్ట్రాల కంటే ముందంజలో ఉందన్నారు. అందుకు నిదర్శనమే గత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ నమోదు కంటే రాష్ట్ర జీఎస్డీపీ 11.43శాతంతో అధికంగా ఉందని వివరించారు. మంగళవారం చిత్తూరులోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నారాయణస్వామి మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం జగన్ పని చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు రాష్ట్రంలో ఎంతో మందికి ఇళ్లు ఇచ్చామని, అనేక పథకాల ద్వారా ఎంతో మంది పేద వారిని ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. గతంలో చంద్రబాబు హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను పట్టించుకున్న పాపాన పోలేదని..ఇప్పుడు జగన్ సీఎం అయిన తర్వాత వారికే పెద్ద పీట వేస్తున్నారన్నారు. ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్సీ జాబితాలోనూ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. తెదేపా హయాంలో ఎక్కువ శాతం అగ్రకులాలకే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవం వచ్చిందని.. ప్రతి పేద విద్యార్థి గొప్ప విద్యను పొందుతున్నారన్నారు. తాము వేసిన రోడ్లపై లోకేశ్ పాదయాత్ర చేస్తూ.. శిలా ఫలకాల్ని ధ్వంసం చేయడం ఏంటని మంత్రి మండిపడ్డారు. పెత్తందార్లకు, పేదవారికి మధ్య నడుస్తున్న పోరులో సీఎం జగన్ దే విజయమన్నారు. తెదేపా నేత అచ్చెన్నాయుడు పోలీసులపై అసభ్యకరంగా మాట్లాడం ఏంటని.. ఇదేనా వారి సంస్కారం అని విమర్శించారు. తెదేపా హయాంలో ఏనాడు దళితులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రం ఎడారిగా ఉండేదని. ఇప్పుడు సీఎం జగన్ వచ్చాక సస్యశ్యామలం అయిందన్నారు. చంద్రబాబు ఎన్టీఆర్ కుటుంబాన్ని సర్వ నాశనం చేస్తున్నారని విమర్శించారు. 14 సంవత్సరాల సీఎం గా ఉన్న చంద్రబాబు సొంత జిల్లాకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు. పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ్. ఎమ్మెల్సీ భరత్. చిత్తూరు నగర మేయర్ అముద. డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ వైసిపి నేతలు పురుషోత్తం రెడ్డి, వెంకట రెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి:జెసి

విశాలాంధ్ర -చిత్తూరు: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులకు కేటాయించిన విధులను భాద్యతగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు స్థానిక సంస్థల రిటర్నింగ్ అధికారి డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్ల పై నోడల్ అధికారులతో రిటర్నింగ్ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు అయిన పోలింగ్ కేంద్రాలను సంబంధిత అధికారులు తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో నిబంధనల మేరకు ఉండాల్సిన అన్ని ఏర్పాట్లు త్రాగునీరు, లైటింగ్, ర్యాంపు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఈ ఏర్పాట్లను చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఏర్పాట్లను ఆర్డిఓలు పర్యవేక్షించాలన్నారు. నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి తప్పులకు తావు లేకుండా పకడ్బందీగా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయముతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశం లో నోడల్ అధికారులు హౌసింగ్ పీడీ పద్మనాభం, ఎస్ ఈ పంచాయతీరాజ్ చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి,సమగ్ర శిక్ష ఎ పి సివెంకట రమణారెడ్డి,డిటిసి బసిరెడ్డి, ఎన్ వై కే అధికారి ప్రదీప్ కుమార్, జిల్లా ఆడిట్ అధికారి రంగయ్య, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి చంద్రశేఖర్ నాయు డు,జిల్లా కో- ఆప రేటివ్ అధికారి బ్రహ్మానందరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ పద్మజ,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకట్రావ్ పాల్గొన్నారు.

జోరు అందుకున్న ఎమ్మెల్సీ నామినేషన్ పర్వం
ఐదు మంది 10 సెట్లు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర -చిత్తూరు: ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పర్వం ఊపందుకుంది. నామినేషన్ల దాఖలకు మరో రెండు రోజుల మాత్రమే గడువు ఉండంతో ఈ పర్వం క్రమేనా ఊపందుకుంది. మంగళవారం ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఐదు మంది అభ్యర్థులు 10 నామినేషన్లు దాఖలు చేశారు. ప్రకాశం జిల్లా కు చెందిన కిరణ్ దాసరన్న, ప్రకాశం జిల్లా కొత్తపట్నం చెందిన మాదాసి జల రామ్, తిరుపతి జిల్లా నాయుడుపేట కు చెందిన దయాకర్ రెడ్డి, ప్రకాశం జిల్లా అర్ధవీడుకు చెందిన భాస్కరరావు, వాకాడికు చెందిన చంద్రశేఖర రావు లు మంగళవారం ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి రెండు సెట్లు చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. బుధవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి అధికార పార్టీకి చెందిన సిపాయి సుబ్రమణ్యం తో పాటు, ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టబద్దుల ఎమ్మెల్సీ స్థానానికి టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, వైసీపీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి లతోపాటు పలువురు నామినేషన్లను దాఖలు చేయనున్నారు. ఉపాధ్యాయ స్థానానికి పిడిఎఫ్ అభ్యర్థులు కూడా బుధవారం అట్టహాసంగా నామినేషన్లను దాఖలు చేయనున్నారు . బుధవారం వివిధ పార్టీల నేతలు నామినేషన్ల కార్యక్రమానికి భారీగా తరలివస్తున్న నేపథ్యంలో చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

గృహప్రవేశాలకు సిద్ధం చేయండి:ఎంపిపి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వం పేదలకు ప్రతిష్టాత్మకంగా అందించిన పక్కాగృహాలను ఉగాధి నాటికి సామూహిక గృహ ప్రవేశాలు చేసేందుకు సిద్ధం చేయాలని ఎంపిపి లతబాలాజీ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంక్షేమ విద్యా సహాయకులు, ఇంజనీర్ అసిస్టెంట్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉగాది నాటికి లబ్దిదారులు పక్కాగృహాల నిర్మాణాన్ని పూర్తి చేసుకుని ప్రభుత్వం నిర్వహించే సామూహిక గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఆర్థికంగా వెనుకబడి ఇళ్ల నిర్మాణాలను చేపట్టలేని వారికి ప్రభుత్వం అందించే రుణ సౌకర్యాలను వివరించి రుణాలు పొంది ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకునేలా లబ్దిదారులకు అవగాన కల్పించాలన్నారు. అలాగే సచివాలయ ఆర్బికే, వేలనెస్ సెంబర్లు వివిధ దశలో ఉన్న వాటిని త్వరితగతిని పూర్ది చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మండల అభివృద్ధికి అందరు సహకారం అందించలన్నారు. మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో నిలవాలని, మెరుగైన పలితాలు తీసుకురావాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ ధనంజయ వర్మ,ఎంపిడివో మోహన్ మురళి,ఈవోపిఆర్డి లక్ష్మీపతి,మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం-ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర -చిత్తూరు: విశాఖపట్నం నుంచి బెంగళూరుకు కారులో గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్ చేసి 96 కేజీల గంజాయి తో పాటు కారును చిత్తూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం నుంచి బెంగళూరుకు గంజాయిని కారులో తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో బంగారుపాలెం మండలం మంగసముద్రం టోల్గేట్ వద్ద పోలీసులు మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఈ మార్గం గుండా వస్తున్న కారులో గంజాయి ఉన్నట్లు పోలీసు గుర్తించి అందులో ఉన్న తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు కు చెందిన అబ్దుల్ అజీజ్, కేరళ రాష్ట్రం కాలికట్ జిల్లాకు చెందిన అభిలాష్, మురళీధర్లను అరెస్ట్ చేసి కార్లో ఉన్న 96 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. విశాఖపట్నం నర్సీపట్నం వద్ద గంజాయి కొనుగోలు చేసి బెంగళూరు కు తరలిస్తున్నట్లు నిందితులు తెలిపినట్లు పోలీసులు చెప్పారు . దీనిపై సమగ్ర విచారణ చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

అంటు వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి
జిల్లా ఆరోగ్య విద్యాధికారి రాజేంద్రప్రసాద్

విశాలాంధ్ర - ఐరాల : చిత్తూరు వైద్య ఆరోగ్యశాఖ నుంచి ఆరోగ్య విద్యాధికారి రాజేంద్ర ప్రసాద్ పొలకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు"అంటువ్యాధులైన టీ.బీ. ముక్తభారత్-2025 ముందస్తు జాగ్రత్తలు" పై అవగాహన కల్పించారు..టీ.బీ అనేది అంటువ్యాధి ఒకరి నుంచి ఒకరు వస్తుంది. వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు తుంపర్ల ద్వారా ఆ గాలి ఎవరైతే పీలుస్తారో వారికి వస్తుంది.టీ.బీ వ్యాధి 'మైక్రో బ్యాక్టీరియం ట్యుబర్కులే' అనే బ్యాక్టీరియా ద్వారా వస్తుంది. ఈ వ్యాధిని సమాజంలో 2025 కు పూర్తిగా నయం చేయాలని ప్రభుత్వం యొక్క లక్ష్యం. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఎవరికైనా లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేసి తగు చికిత్స తీసుకునేటట్లు అవగాహన కల్పించాలి. అప్పుడే టి.బీ వ్యాధిని సమాజం నుంచి ప్రజల భాగస్వామ్యంతో పూర్తిగా పారద్రోలవచ్చు. మరియు వివిధ ఆరోగ్య సూత్రాలపై వివరించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలకల ప్రధానోపా ధ్యాయురాలు శాంత కుమారి మరియు ఉపాధ్యాయులు,శంకరమ్మ హెల్త్ సూపర్వైజర్, మౌనిక సి.హెచ్. ఓ, జ్యోతిర్మయి హెల్త్ సెక్రటరీ,, తులసి ,సిద్ధమ్మ, రెడ్డమ్మ,సుజాత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

థైరాయిడ్ నివారణ పై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర ఐరాల: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి ఆరోగ్య విద్యాధికారి రాజేంద్రప్రసాద్ ఐరాల ఆరోగ్య కేంద్రం పరిధిలోని పొలకల పంచాయతీ చిన్నస్వామి రెడ్డి పల్లి నందు"థైరాయిడ్ నివారణ పై కల్పించారు. ఎక్కువ స్త్రీలలో థైరాయిడ్ వ్యాధి ఈ మధ్యకాలంలో వస్తుంది. కారణం అయోడిన్ ఆహారంలో సరిగా తీసుకోకపోవడం వల్ల.అయోడిన్ ముఖ్యంగా ఆలుగడ్డలు ,ఆకుకూరలలో ఎక్కువ ఉంటుంది.ఈ అయోడిన్ ప్రతి మనిషికి తక్కువ మోతాదులో 100 మైక్రోగ్రామ్స్ మాత్రమే అవసరం, ప్రస్తుతం ఇది మార్కెట్లో దొరికే సాల్ట్ ప్యాకెట్ల నందు మిక్స్ చేసి అయోడైజ్డ్ సాల్ట్ అమ్మడం జరుగుతుంది. కావున ప్రజలు ఈ టాటా కంపెనీ సాల్ట్ ని కూరల్లో వాడినట్లయితే సరిపోతుంది. కావున ప్రజలు ఈ థైరాయిడ్ సమస్యకు గురి కాకుండా ఉండాలంటే పై సూచనలు పాటించాలి. అలా కాకుంటే ఒక్కసారి థైరాయిడ్ వస్తే జీవితాంతం మందులు వాడాల్సిన ఉంటుంది. ఈ థైరాయిడ్ రెండు రకాలు హైపోథైరాయిడ్, హైపర్ థైరాయిడ్. ఇందులో ఏ రకం వచ్చిన జీవితాంతం మందులు వాడాల్సిందే. మందుల వాడనిచో వివిధ రకాల శరీరపు లోపల భాగాలకు సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. జాగ్రత్తతో ఈ దీర్ఘ కాలిక వ్యాధి రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలని కోరడమైనది. అలాగే రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, వివిధ రకాల క్యాన్సర్లు నివారణపై, ఆరోగ్య సూత్రలపై అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో శంకరమ్మ హెల్త్ సూపర్వైజర్, మౌనిక సిహెచ్ఓ ,జ్యోతిర్మయి హెల్త్ సెక్రటరీ, తులసి ,రెడ్డమ్మ, సిద్ధమ్మ ,సుజాత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు అందరూ కలసి పనిచేయండి

విశాలాంధ్ర - రామకుప్పం :జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ కి చెందిన అభ్యర్థి గెలుపుకు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి పిలుపునిచ్చారు . మంగళవారం మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పంచాయతీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిటీ ఇన్చార్జీలు తదితర నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి యువత చురుగ్గా పాల్గొని ఎమ్మెల్సీ ఓటర్లు చేర్చడం ఓటర్లకు టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ను గెలుపు కోసం కృషి చేయాలన్నారు . గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైసిపి గుండాల దాడి ని తీవ్రంగా ఖండించారు. ఓటమి భయంతోనే రాష్ట్ర వ్యాప్తంగా రౌడీయిజానికి పాల్పడుతున్నారని. తెదేపా శ్రేణులను భయభ్రాంతులకు గురిచేసిన రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందాలని వైసీపీ అధిష్టానం ఇటువంటి దాడులకు పాల్పడుతుందన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తల పై ఎన్ని కేసులు పెట్టిన వెనక్కి తగ్గేదే లేదని, రాష్ట్రంలోని ప్రజల ప్రయోజనాలే ధ్యేయంగా ముందుకెళ్తామన్నారు. ప్రభుత్వ అరాచకాలపై పోరాటం చేసి టిడిపి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహులు, నేతలు సీతాపతి శ్రీనివాసులు రెడ్డి, ,చలపతి, , విజయ్ కుమార్ రెడ్డి, వెంకటాచలం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బంగారమ్మకు ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటి నగరం : కార్వేటి నగరంలోని శ్రీ బంగారు అమ్మకు మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు దర్శనం చేసుకుని మొక్కుబళ్లు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు ఆలయ కమిటీ అధ్యక్షులు కె ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

104 వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: గ్రామస్తులు 104 వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని షమామ రెహమాన్ అన్నారు. పులిచెర్ల పి హెచ్ సీ పరిధిలోని పాలెం పంచాయితి కోటపల్లెలో మంగళవారం 104 వాహనం ద్వారా ప్రజలకు వైద్య సేవలను అందించారు. వ్యాధులపై అవగాహన కల్పించి వ్యాధులు నివారణ పై అవగాహన కల్పించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కిషోర్ కుమార్, జబిన్ తాజ్, పావని, రోహిణి, స్వర్ణలత, కళారంజిని, శివరాణి, దివ్య ,షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యాడ్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పలమనేరు: స్థానికవ్యవసాయ మార్కెట్ కమిటీని ఆకస్మిక గా తనిఖీ చేసిన రాహుల్ పాండే, రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఆం.ప్ర, ప్రభుత్వం గుంటూరు వారు మార్కెట్ యార్డు పలమనేరు నందు జరుగుతున్న పలు అభివృద్ధి పనులు గురించి సమీక్షించారు. వారితో పాటు ఆర్జెడిఎం కడప సి .రామాంజనేయులు ఆర్డిడిఎం కడప లావణ్య, ఏడిఎం చిత్తూరు ఎం పరమేశ్వరన్, ఈ ఈ కడప వేంకటేశ్వరావు, డీ ఈ ఈ ,చిత్తూరు కే హరినారాయణరెడ్డి, వారితో పాటు పలమనేరు మార్కెట్ కమిటీ అధ్యక్షులు పి హేమంత్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు,ఎం ఆర్.పుష్పలత ఆంజనేయులు,సభ్యులు శ్రీ సుబ్రమణ్యంపాటు పలమనేరు మార్కెట్ యార్డు కార్యదర్శి వి.సంజీవ కుమార్ యార్డు ఇంచార్జ్ జ్ఞానాంబ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈఓ సిద్ధరామయ్య సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర పులిచెర్ల- కల్లూరు:- విధి నిర్వహణలో ఎంఈఓ సిద్ధరామయ్య సేవలు ప్రశంసనీయమని కల్లూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పోకల తాతయ్య అన్నారు. పులిచెర్లలో మంగళవారం రిపబ్లిక్ దే సందర్బంగా ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రం అందుకున్న ఎంఈఓ ను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి వెంకట సిద్దులు ,సభ్యులు ప్రకాష్ ,ఆర్. ఎన్ .రాజన్, రాజారెడ్డి ,మహమ్మద్ అలీపాల్గొన్నారు.

నామ పలకాలు తెలుగులోనే ఉండాలి

విశాలాంధ్ర-పలమనేరు : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా పలమనేరు పురపాలక కమిషనర్ కిరణ్ కుమార్ కు మరియు గంగవరం పంచాయతీ కార్యదర్శులకు నామ ఫలకాలు తెలుగులోనే ఉండేలా చూడాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసి నాదం నాయుడు, శ్రీపురం సీతారామయ్య, నరేంద్ర, లతోపాటు పాల్గొని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత
- ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: అక్రమ పద్ధతుల్లో గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను బంగారుపాళ్యం పోలీసులు పట్టుకుని వారి వద్ద నుండి 10 లక్షలు విలువ గల 96 కేజీల గంజాయి ఐదు లక్షల విలువ గల కారును మంగళవారం స్వాధీనం చేసుకున్నారు పలమనేరు డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బంగారుపాళ్యం సిఐ నరసింహారెడ్డి ఎస్సై మల్లికార్జున రెడ్డి తహసిల్దార్ బెంగురాజు లతో కలిసి ముందస్తు సమాచారం మేరకు మహాసముద్రం టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలను చేపడుతున్నారు .ఈ క్రమంలో చిత్తూరు వైపు నుండి గంజాయిని తరలిస్తున్న కారు ను పరిశీలించగా అందులో ఉన్న గంజాయితోపాటు తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు కు చెందిన అబ్దుల్ జలీల్ (36)కేరళ రాష్ట్రం కాలికట్ కు చెందిన మురళీధరన్ (35) ,అభిలాష్(36) లను అదుపులోకి తీసుకోగా డ్రైవర్ రమేష్, సంబు లు పరారయ్యారు నిందితులు నర్సీపట్నం నుండి బెంగుళూరుకు ఈ గంజాయిని తరలించి క్రమంగా సొమ్ము చేసుకుంటున్నట్లు విచారణలో బయటపడింది. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్ట్ చేయాలి:టిడిపి

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై జరుగుతున్న దాడులపై తక్షణమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకోవాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ సుగుణమ్మ గారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కక్షపూరితంగా, వ్యవహార శైలితో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడడం దారుణం అన్నారు. మొన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపైన, నిన్న గన్నవరం టిడిపి కార్యాలయంపైన వైకాపా గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు దాడి చేస్తున్న వారిని అరెస్టు చేయకపోగా, ఖండించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేయడాన్ని తప్పుపట్టారు. నేటికీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పట్టాభిరామ్ ఆచూకీ పోలీసులు తెలపకపోవడం ఆక్షేపనీయమని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అప్రజస్వామిక విధానాలపైన, దాడులపైన,అత్యాచారాలపైన రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం హెూంశాఖ కార్యాలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాత్రపై ఆరా తీయాలని కోరారు.

చిరు వ్యాపారుల మహాసభలను జయప్రదం చేయాలి:ఏఐటియుసి

విశాలాంధ్ర- సత్యవేడు: తిరుపతి జిల్లా గూడూరులో మార్చి నెల 3,4 తేదీలలో జరగనున్న వీధి విక్రయదారుల మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటియుసి సత్యవేడు నియోజవర్గ కార్యదర్శి ఆమ్బాకం చిన్నిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం సత్యవేడులో మహాసభల గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చిన్నరాజ్ మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాలలో పళ్ళు పాలు పూలు ఆకుకూర, కూరగాయలు తదితర నిత్యవసర వస్తువులను చిరు వ్యాపారాలు విక్రయిస్తున్నట్టు చెప్పారు. ప్రజలకు అవసరమైనటువంటి వస్తువులను నిత్యం తమ ఇళ్ల దగ్గరకు వీధిలో బల్లపైన గుట్టల్లో అమ్ముతూ జీవనం సాగిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.ఇందుకు అనుగుణంగా సిరు వ్యాపారుల కార్మికులుగా లక్షలాది మందికి ఉపయోగపడే ఒక చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం 2016 సంవత్సరంలో తేవడం జరిగిందన్నారు.అయితే దీన్ని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నీరు కారుతుంది అన్నారు. ఈ చట్టాలను పగడ్బందీగా అమలు కోసం చిరు వ్యాపారులందరూ ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.అనేక ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగ ఉపాధి దొరకక వీధి విక్రయదారులుగా మరికొందరు చిరు వ్యాపారులుగా మారిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.వీరందరికీ బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు ఇప్పించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.దీంతోపాటు గుర్తింపు కార్డు కూడా ఇవ్వాలని ఆయన కోరారు. రాబోయే కాలంలో తమ హక్కులు సాధించడం కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలోఏర్పడినటువంటి వీధి విక్రయ దారుల సంఘం ద్వారా ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో సత్యవేడు మండల ఏఐటియుసి నాయకులు మురళి కృష్ణమూర్తి సిరి వ్యాపారుల సంఘం నాయకులు తరుణ్ కుమార్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వన్నెరెడ్డి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సిపాయికి సన్మానం

విశాలాంధ్ర - ఏర్పేడు : యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన రష్ హాస్పిటల్స్ అధినేత ప్రజానాయకులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం కి ఘనంగా సన్మానం చేయడం జరిగిందని వన్నెరెడ్డి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియెజకవర్గం లో 50 వేలకు పైగా ఓట్లు ఉన్నటి వంటి వన్నెకులక్షత్రియులను(వన్నెరెడ్డి, పల్లెరెడ్డి) దృష్టిలో పెట్టుకొని వన్నెకుల క్షత్రియులు అయినటువంటి ప్రజనాయకులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం కి ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినటు వంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మరియు ఎమ్మెల్సీరావడానికి తోడ్పడిన శ్రీకాళహస్తి నియెజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కి వన్నెరెడ్డి యువజన సేవా సంఘం తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వన్నెరెడ్డి సేవా సంఘం ఏర్పేడు మండల అధ్యక్షులు వినోద్, హనుమంత్ ,సునీల్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగు గంగా కాలనీ నందు గల ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఇంఛార్జి ప్రిన్సిపల్ వి .కె.దీన్ దయాల్ అధ్యక్షతన తెలుగు విభాగ అధ్యాపకులు ఓ. గీత ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ఇంఛార్జి ప్రిన్సిపల్ వికె దీన్ దయాల్ మాట్లాడుతూ మాతృభాష యొక్క గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు చక్కగా తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవాలని 1999 నవంబర్ 17న యునెస్కో ప్రకటించిందని తెలిపారు. 2000 సంవత్సరం నుండి ఈ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు అని తెలిపారు. తెలుగు అధ్యాపకులు గీత మాతృభాషా దినోత్సవాన్ని గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి .మహేశ్వరి భాషా ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. ఆంగ్ల అధ్యాపకురాలు డాక్టర్ టి.మాలతి గాబ్రియల్ అంతర్జాతీయ మాతృభాషను పరిరక్షించుకోవాలనే ఉద్దేశంతో ఈ భాషా దినోత్సవాన్ని ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నారని తెలియజేశారు. అలాగే అధ్యాపకులు సాహితీ రేవతి తెలుగు భాష గొప్పతనాన్ని గురించి తెలిపారు. తర్వాత విద్యార్థులు కూడా భాషా ప్రాముఖ్యతను గురించి చక్కగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సిపాయి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి రష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మంగళవారం శ్రీకాళ హస్తి శాసనసభ్యులు బియ్యపు మధు సూదన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలను గుర్తించి వారికి తగిన గుర్తింపు ఇస్తున్న పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీయేనని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు మనసులను దోచుకున్నారని అలాగే అత్యధిక జన సాంద్రత కలిగిన బీసీలకు సమస్త స్థానం కల్పించి బీసీల మనసును దోచుకున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో 175 నియోజవర్గాలలో విజయ దంఖా మోగించి టిడిపిని భూస్థాపితం చేసేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బియ్యపు మధుసూదన్ రెడ్డిని లక్ష భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు బీసీలు ముందుంటారని అలాగే తన తన సామాజిక వర్గమైన వన్నె కులక్షత్రియులు వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా ఉంటారని మాట ఇస్తే మడపం తప్పేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, పెరుమాళ్ రెడ్డి, తిరుమలరెడ్డి, బుజ్జి రెడ్డి, కిట్టు మేస్త్రి ,బజాజ్ మురళి రెడ్డి, మధు రెడ్డి, ఎమ్మెస్ రెడ్డి ,భరత్ రెడ్డి, న్యాయవాది లక్ష్మీపతి రెడ్డి, ఉదయ్ కుమార్, ముత్యాల కృష్ణ, మల్లెంబాకం మునికృష్ణారెడ్డి, జీవీకే రెడ్డి, హేమంత్ రెడ్డి, కార్తిక్ రెడ్డి, చంద్రారెడ్డి, కల్లిపూడి పెరుమాళ్ రెడ్డి, శివారెడ్డి, దీపక్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఢిల్లీ రెడ్డి ,మరియు భారీ స్థాయిలో వన్నె కుల క్షత్రియులు పాల్గొన్నారు.

ప్రపంచ గమనానికి దిక్సూచి కమ్యూనిష్టు పార్టీ ప్రణాళిక

గడిచిన చరిత్రంతా వర్గ పోరాటాల చరిత్రే - సీపీఐ, రాష్ట కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు.

విశాలాంధ్ర- తిరుపతి: కమ్యూనిష్టు పార్టీ ప్రణాళిక వెలువడి 176వ సం. సందర్భంగా సీపీఐ అద్వర్యంలో రెడ్ బుక్ డే సెమినార్ ను తిరుపతి, బైరాగి పట్టెడ, సోషలిస్టు అధ్యయన కేంద్రంలో సీపీఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ అధ్యక్షన జరిగింది. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా సీపీఐ, రాష్ట కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు విచ్చేసి మాట్లాడుతూ ప్రపంచ గమనానికి దిక్సూచి కమ్యూనిష్టు పార్టీ ప్రణాళికని గడిచిన చరిత్రంతా వర్గ పోరాటాల చరిత్రేనని ఉద్ఘాటించారు. కార్ల్ మార్క్స్ మరియు ఫ్రెడరిక్ ఎంగెల్స్ 21 ఫిబ్రవరి 1848న కమ్యూనిస్టు మానిఫెస్టోను ప్రచురించారని నాటి నుంచి ప్రపంచ కమ్యూనిస్టులకు దిక్సూచిగా నిలిచిందన్నారు. గ్రామాలలో జనాభా పట్టణాలకు వలస పోతారని, పెట్టుబడి దారులు ప్రపంచాన్ని జయిస్తారని, సామ్రాజ్యవాదం ప్రపంచ మానవాళికి ముప్పు కలిగిస్తుందని తద్వారా వర్గ పోరాటాలు నిత్య కృత్యమౌతాయని మార్క్స్ మహాశయుడు ఆనాడే హెచ్చరించారన్నారు. భారత దేశంలో ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ కబంధహస్తాల నుంచి పాలక ప్రభుత్వాలను విముక్తి కలిగించేటటువంటి ఉద్యమాలను ఉదృతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సీపీఐ, జిల్లా కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ మార్క్స్ మహాశయుని ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి సీపీఐ కార్యకర్తల్లందరూ కమ్యూనిష్టు పార్టీ ప్రణాళికను తప్పక అధ్యయనం చెయ్యాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. కుమార్ రెడ్డి మాట్లాడుతూ మార్క్స్, ఎంగెల్స్ మహాశయులు గొప్ప తత్వవేత్తలు ప్రపంచాన్ని మార్చాలని సంకల్పించి కమ్యూనిస్టు మేనిఫెస్టో ను రూపొందించారని, పెట్టుబడిదారీ వర్గం నుంచి దోపిడీ వర్గాన్ని కాపాడటమే మార్క్సిజం మని, మార్క్సిజానికి మరణం లేదని , పార్టీ ప్రణాళిక కార్మికోద్యమానికి దిక్సూచని సూచించారు. ఈ సెమినార్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రాధాకృష్ణ, బి. నదియా, వి. ఉదయ్, బండి చలపతి, కత్తి రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కల్యాణ వైభోగమే...
అంగరంగ వైభవంగా ఆది దంపతుల కల్యాణం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆకాశం పందిరిగా... భూ మండలం వేదికగా... సకల దేవతాగణాలు వీక్షిస్తుండగా... అశేష భక్తజన వాహిని మధ్య ఆదిదంపతుల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం వేకువ జామున 5గంటల ప్రాంతంలో జ్ఞానప్రసూనాంబ దేవికి శ్రీకాళహస్తీశ్వరునిచే మాంగల్యధారణ కార్యక్రమం పూర్తయింది. ఇదే శుభ ఘడియలో ఆది దంపతుల సమక్షంలో పలువురు జంటలు వివాహం చేసుకుని ఒక్కటయ్యారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం వేకువ జామున ఆది దంపతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకు మునుపు సోమవారం రాత్రి ఆలయంలోని అలంకార మండపంలో శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని స్వర్ణాభరణాలతో అలంకరించారు. ఆలయ పురోహితులు స్వామి, అమ్మవార్లకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వామి వారిని గజ వాహనం పైనా... అమ్మవారిని సింహ వాహనం పైనా అధిష్టింప చేశారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు... కళాకారుల ఆటలు, పాటల మధ్య ఆది దంపతులు పెండ్లి మండపం వద్దకు చేరుకున్నారు. పెండ్లి మండపం వద్దకు మొదట పరమేశ్వరుడు చేరుకున్నాడు. మధ్యలో పార్వతీదేవి అలకబూనారు. చండికేశ్వరుడు మధ్యవర్తిత్వం నిర్వహించి అమ్మవారి అలక తీర్చారు. అందుకు సంతృప్తి చెందిన పార్వతీదేవి పెండ్లి మండపం వద్దకు చేరుకున్నారు. గంగాధరుడు, శివానీ పెళ్లి పీటలపై ఆశీనులయ్యారు. వేదపండితులు కలశ స్థాపన చేశారు. సంకల్పం, యజ్ఞాహుతి పూజలు పూర్తి చేశారు. ఈ పూజల అనంతరం వేదపండితులు మంత్రోచ్చరణలు చేస్తూ ఆది దంపతుల కల్యాణ ఘట్టాన్ని పూర్తి చేశారు. శివపార్వతుల కల్యాణం వీక్షించడానికి పట్టణ వాసులతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వారు వేలాదిగా తరలి వచ్చారు. కల్యాణం వీక్షించడానికి వచ్చిన భక్తజనంతో నగరివీధి, నెహ్రూవీధి నిండి పోయాయి. కాగా ఆది దంపతుల కల్యాణం సందర్భంగా వివాహం చేసుకున్న వారికి ఆలయం తరపున మంగళ సూత్రాలు, పసుపు, కుంకుమ, గాజులు, దుస్తులు అందజేశారు. పార్వతీదేవికి మాంగల్యధారణ చేసిన ఘడియలోనే ఈ జంటలు కూడా మాంగల్య ధారణ కార్యక్రమం పూర్తి చేశారు.

రుద్రాక్ష చప్పరాలపై ఆది దంపతుల పురవిహారం

శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ఉదయం ఆది దంపతులు రుద్రాక్ష చప్పరాలపై పురవిహారం చేశారు. ఆది దంపతుల కల్యాణం ముగిసిన తరువాత ఉత్సవ మూర్తులను ఆలయానికి తీసుకెళ్లారు. ఉదయం 11గంటల ప్రాంతంలో అలంకార మండపంలో పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను రుద్రాక్ష చప్పరాలపై అధిష్టింప చేసి పురవిహారానికి తీసుకువచ్చారు. రుద్రాక్ష చప్పరాలపై పురవిహారం చేస్తున్న ఆది దంపతులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.కర్పూరహారతులుసమర్పించిమొక్కులు తీర్చుకున్నారు.

నేడు కైలాసగిరి ప్రదక్షిణ

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించనున్నారు. శివపార్వతుల కల్యాణానికి విచ్చేసిన సకల దేవతా గణాలకు వీడ్కోలు చెప్పేందుకు స్వామి, అమ్మవార్లు ఈ ప్రదక్షిణకు వెళ్లనున్నారు. కైలాసగిరి ప్రదక్షిణ పురస్కరించుకుని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ అధికారులు కోరుతున్నారు.

దేవాలయ ధర్మకర్తలు
'ధర్మ' కర్తవ్యాన్ని విస్మరించడం తగదు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టం ప్రకారం రాష్ట్రంలోని దేవాలయాలకు ధర్మకర్త లుగా నియమితులైన వారు తమ ధర్మ కర్తవ్యాన్ని విస్మరించడం తగదని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన రెండు దశాబ్దాలుగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రైవేటు కార్యక్రమాల చిత్రీకరణను నిషేధిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఈ సాంప్రదాయాన్ని తుంగలో తొక్కి ప్రముఖ గాయని మంగ్లీ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయం లోపల గల నిషేధిత ప్రాంతాలలో పాటలు పాడుతూ, నృత్యం చేస్తున్న వీడియోను చిత్రీకరించడం జరిగిందన్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో ఆచరిస్తున్న సాంప్రదాయాలను అనుసరించి స్థానికంగా పూజాదికాలు మరియు ఉత్సవాలునిర్వహిస్తారు. ఇందులో భాగంగానే ఆలయం లోపలి భాగంలో అనుమతి లేకుండా ప్రైవేటు వ్యక్తులు వీడియోలు, ఫోటోలు చిత్రీకరించడాన్ని నిషేధించడం జరి గిందన్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం సాంప్రదా యాలకు విరుద్ధంగా మంగ్లీ వీడియో చిత్రీకరణకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసింది ఎవరు ? అనుమతి ఇచ్చింది ఎవరు? పై విష యాన్ని ధర్మకర్తల మండలిలో చర్చించారా?లేదాఅనే విషయాలను భక్తజన కోటికి తెలియజేయాల్సిన గురుతర బాధ్యత ధర్మకర్తల మండలి పైన ఉన్నదని ఉమేష్ పేర్కొన్నారు. ధర్మ విరుద్ధంగా మంగ్లీ చిత్రీకరించిన వీడియోను నిషేధించి, సంబంధిత వీడియోను సామాజిక మాధ్యమాలలో ఎక్కడా ప్రసారం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సచివాల సమాచారం బోర్డు
నిర్లక్ష్యంగా వహిస్తున్న అధికారులు



విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో క్రొత్త గ్రామ సచివాలయం 25 26 వార్డు గతంలో 13. 22 ,23, ఈ వార్డుల్లో గ్రామ సచివాలయం విధి విధానాల్లో అందుబాటులో ఉండి గ్రామాల్లోని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాన్ని ఆయన అభివృద్ధిని తుంగలో తొక్కుతున్నారు గ్రామ సచివాలయం రెవెన్యూ సెక్రెటరీ నిర్లక్ష్యంగా వహిస్తూ తమదంటూ స్టైల్లో వ్యవహరించడం వల్ల ప్రజలు ఆవేదన చెందుతున్నారు ఇటు పుత్తూరు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు ఇలాగే కొనసాగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సచివాలయం అధికారులకి హెచ్చరించారు గ్రామ సచివాలయంలో గ్రామ ప్రజలకు ఎల్లవేళల సేవలు చేయాలని ఆయన సంక్షేమ పథకాలను ప్రజలకి అందే విధంగా సమాచార బోర్డు ఏర్పాటు చేసి పట్టిక బోర్డు కూడా నిర్వహించాలి ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఎవరు పడితే వారు ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరించడం నంబంధిత కాదని ఆయన తెలిపారు జిల్లా శాఖ అధికారులు స్థానికులు గ్రామ ప్రజలు సమస్యల పైన ఫోన్ చేస్తే వెంటనే ఫోన్ చేసి మాట్లాడి ఆ సమస్యని పరిష్కరిస్తారు గ్రామ నచివాలయం అధికారులు సిబ్బందిలో మాత్రం ఫోన్ చేసిన ఎవరు ఫోన్ తీయరు వారు ఇష్టం వచ్చినట్టుగా వివరిస్తున్నారు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు లేని పక్షంలో గ్రామ సచివాలయం ముందు నిరసన తెలియజేస్తారని విశాలాంధ్ర జాతీయ దినపత్రిక విలేకరులకు తెలియజేశారు.

పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంటు పునరుద్ధరిస్తాం
స్కిట్ కళాశాలకు పూర్వవైభవం తెస్తాం
-యువగళంలో నారా లోకేష్ హామీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పోస్టు గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంటు పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. 23వ రోజైన మంగళవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లో యువగళం పాదయాత్ర ఆయన నిర్వహించారు. శ్రీకాళహస్తి మండలం వెంకటాపురం వద్ద వన్నెకుల క్షత్రియులతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ సాధారణ వ్యక్తి ఫీజు రీయింబర్స్ మెంటు సమస్యను నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... పోస్టు గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంటును జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.. ఇలా చేయడం వలన పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివే అవకాశం కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కోల్పోతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంటు పునరుద్ధరించి... వారి చదువులు కొనసాగే విధంగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. కాగా శ్రీకాళహస్తిలో శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల మూతపడ్డ విషయాన్ని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ సమావేశంలో నారా లోకేష్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కళాశాలలో సుమారు 3వేల మంది విద్యార్థులు ఉండేవారని.. అలాంటి కళాశాల మూత పడటంతో ఈ ప్రాంత పేద విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుకు దూరమవుతున్నారని చెప్పారు. ఇందుకు స్పందించిన నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే... స్కిట్ కళాశాల తెరిపించి పూర్వవైభవం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వన్న కుల క్షత్రియులతో నారా లోకేష్

విశాలాంధ్ర - ఏర్పేడు : బండారుపల్లి గ్రామంలో మంగళవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం వన్న కుల క్షత్రియలతో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముఖాముఖి కార్యక్రమం రాష్ట్ర పార్టీ కార్యదర్శి వనికుల క్షత్రియ నాయకుడు రెడ్డి వారి గురువారెడ్డి అధ్యక్షతన నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో పలువురు వనకుల క్షత్రియ సోదరులు లోకేష్ ని మా సామాజిక వర్గం ఈ నియోజకవర్గంలోనూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనూ అత్యధిక జనాభా కలిగి ఉన్నావని వారి దృష్టికి తీసుకురావడమైనది రాజకీయంగాను ఆర్థికంగానూ మాకు ప్రాధాన్యత ఇవ్వాలని వారి వారి దృష్టికి తీసుకురావడం అయినది వారు తక్షణ స్పందించి మీరు ఊహించిన విధముగా అవకాశాలు రాజకీయంగా కల్పిస్తానని ఆర్థికంగా బలోపేతం చేస్తానని వారు హామీ ఇవ్వడం అయినది ఈ కార్యక్రమంలో పలువురు వన్నెరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి ప్రధాన కేంద్రంగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్సిక్ మహా సంఘం రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకొంటున్నట్లు ఆ సంఘం జాతీయ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్ వెల్లడించారు. ఏబీఆర్ ఎస్ఎం జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి నారాయణ లాల్ గుప్తా మాట్లాడుతూ ఆధ్యాపకుల సమస్యలను పరిష్కరించడంలో ఈ సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. నూతన విద్యా విధానం విధివిధానాలు, క్రమపద్ధతుల గురించి కూడా మేధావుల సమక్షంలో చర్చించి వివిధ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వానికి అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కమిటీ నూతన అధ్యక్షులుగా ఆచార్య వై.వి రామిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఉపాధ్యక్షులుగా ఆచార్య సి.వాణి మహిళా విశ్వవిద్యాలయం, అచార్య ఆర్ శివరామకృష్ణ (నాగార్జున విశ్వవిద్యాలయం), డాక్టర్ బి. శరత్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ జి రంగనాథం అనంతపురం, కార్యదర్శులుగా డాక్టర్ బుల్జిదాస్, డాక్టర్ జగదీష్, డాక్టర్ రాంబాబు లను ఎన్నుకున్నట్లు తెలిపారు. కోశాధికారిగా డాక్టర్ రాజశేఖర్ ఎస్వీ యూనివర్సిటీ, మహిళా రిప్రజెంటేటివ్ గా డాక్టర్ సి. శ్రీదేవి, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగంలో ఇన్చార్జిగా డాక్టర్ రవి ప్రసాద్, సెక్రెటరీగా డాక్టర్ మహేంద్రనాథ్ చౌదరి, స్టడీ సర్కిల్ కు డాక్టర్ సంధ్య, ట్రైనింగ్ సెల్ కు డాక్టర్ విజయకుమార్, మీడియాకు ప్రతినిధిగా డాక్టర్ ఢిల్లీశ్వర్, పబ్లికేషన్ రిలేషన్స్ కి డాక్టర్ రజిని సభ్యులుగా ఎన్నుకున్నట్లు వారు వివరించారు. నూతన కమిటీకి జాతీయ నాయకులు నారాయణలాల్ గుప్తా, గుంతా లక్ష్మణ్ లు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సూచించారు.

నూతన వధూవరులకు బంగారు తాళిబొట్లు పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళ హస్తీశ్వర స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సౌజన్యంతో నూతనవధూవరులకు బంగారు తాళిబొట్లు మంగళవారం పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం శుభసందర్భంగా సుమారు 63 మంది నిరుపేద నూతన వధూవరులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీవాణి రెడ్డి బియ్యపు నూతన వస్త్రాలు, బంగారు తాళి బొట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డు సభ్యులు గుమ్మడి బాలకృష్ణ, లోకేష్ యాదవ్, సుమతి, సునీత సింగ్, సాగిరా బి.మున్నా, జయ శ్యామ్, కృష్ణ, చంద్ర, కంట ఉదయ్ కుమార్, నందా,హరీ, సుబ్బరాయులు, లక్ష్మి పతి, రవి, కొల్లూరు హరి నాయుడు, మొదుముడి రవి, గణేష్, మని, కల్యనమ్మ, విజయ లక్ష్మి, దేవి అలాగే పట్టణ వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు బాషా దినోత్సవం

విశాలాంధ్ర - ఏర్పేడు: అంతర్జాతీయ తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాహితీవేత్త మరియు రచయిత నామిని సుబ్రహ్మణ్యం నాయుడు మరియు భాష ఉద్యమంలో తన వంతు బాధ్యతగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి సాకం నాగరాజు అలాగే దామోదర్ రామచంద్ర రెడ్డి వీరందరూ ఈరోజు జడ్పీ హైస్కూల్ పాపా నాయుడు పేటకు విచ్చేసి వారు రాసినటువంటి పుస్తకాలను పాఠశాల విద్యార్థులందరికీ పంచి, పాఠశాల గ్రంథాలయానికి విలువైనటువంటి కొన్ని పుస్తకాలను ఇచ్చి వారు సభ సమావేశంలో తెలుగు భాష ప్రాముఖ్యతను అవసరాన్ని గొప్పతనాన్ని తెలుగు భాష వైభవాన్ని చాటి. వారితో పాటుగా పాఠశాల అభివృద్ధి ధ్యేయంగా పాఠశాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ కుమార్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకంగా మెడల్స్ ను అందించారు.

సమావేశం మందిరానికి స్థలం ఎంపిక:తహశీల్దార్

విశాలాంధ్ర -చంద్రగిరి : చంద్రగిరి మండలం పనపాకం పంచాయతి లో స్థానిక శాసనసభ్యులు,తుడా చైర్మన్,డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సారధ్యంలో తుడనిధులతో వైయస్సార్ సమావేశం మందిరం, ధ్యాణ మందిరం, బల్క్ మిల్క్ సెంటర్ లకు నిర్మించనున్నారు. పనపాకంపేటలో స్థలం కేటాయింపు కోసం చంద్రగిరి తాహసిల్దారు శిరీష స్థలాన్ని పరిశీలించి భవన నిర్మాణానికి స్థలం కేటాయించారు.ఈ స్థలములో తుడా నిధులతో నిర్మించనున్న వైయస్సార్ సమావేశ మందిరం, ధ్యాణ మందిరం, బల్క్ మిల్క్ సెంటర్ లను ఏర్పాటు చేర్పాటు చేయనున్నారు.పనపాకంపేటలో గ్రామకంఠం (ప్రభుత్వ భూమి) ఉండటంతో స్థానిక నాయకుల సూచన మేరకు అధికారులు స్థలాన్ని పరిశీలించి కేటాయించారు.స్థానిక ప్రజలు శాసనసభ్యులు డా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పానేటి చెంగల్రాయులు,మాజీ సర్పంచ్ కసా గోపాల్,స్కూల్ కమిటీ చైర్మన్ అజయ్ కుమార్,యంఇఓ లలితకుమారి ,ఆర్ఐ సులోచనమ్మ,వీఆర్వో శ్రీనివాసులు, వీఆర్ఏ బాలసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఎపిలో వాలంటీర్ వ్యవస్థ రాజ్యాంగేతర శక్తి గా నడుస్తోంది

విశాలాంధ్ర -చంద్రగిరి: ఎపిలో వాలంటీర్ వ్యవస్థ రాజ్యాంగేతర నడుస్తోందని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి పేర్కొన్నారు. మంగళవారం టవర్ క్లాక్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీలో వాలంటీర్ వ్యవస్థ రాజ్యాంగేతర శక్తిగా నడుస్తోందనడానికి రెండు రోజుల క్రితం సోషియల్ మీడియాలో తుడ అడ్వైసర్ ఆడియో కలకలం సృష్టించిన విషయం తెలిసిందేనన్నారు. వాలంటీర్లను ఎమ్మెల్యే ఆఫీసులకు అనుసంధానం చేసేలా ఆడియోలో సారాంశం వుందన్నారు. ప్రతి 50 గృహాలకు ఉన్న ఒక్కో వాలంటీర్ ద్వారా ఇంటింటి పర్సనల్ డేటాను సేకరిస్తున్నారని వ్యక్తిగత డేటాను సేకరించడం కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప చట్టరీత్యా నేరం అన్నారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరువ చేయడానికి వాలంటీర్ వ్యవస్థ పనిచేయాలనివాలంటీర్లకు ఆదేశించిన పనులకు మించి వ్యక్తిగత డేటా సేకరణ చేపడితే కలెక్టర్, ఆర్డీవో, పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా వాలంటీర్లు పనిచేస్తే చట్టప్రకారం శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.